సంపుటి :02 సంచిక :78 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

మంగళవారం 06, మే 2025

ఉష్ణోగ్రతలు

కనిష్టం : 27

గరిష్టం : 36




## ఆరెంజ్ అలర్ట్

- ఉమ్మడి వరంగల్ జిల్లా వాతావరణ శాఖ హెచ్చరిక
- ఉరుములు.. మెరుపులు.. వడగండ్లు !
- నేడు పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షం
- మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల్లో తీవ్రత

03

నిన్నమొన్నటి వరకు ఎండలు దంచికొట్టడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాప్రజలు అల్లాడిపోయారు. రెండు మూడు రోజుల నుంచి ఉష్ణోగ్రతలు తగ్గడంతో కాస్త ఉపశమనం పొందారు. హైదరాబాద్ వాతావరణశాఖ మంగళవారం మరో కూల్ కూల్ వార్త తెలిపింది. బంగాళా ఖాతంలో ఉపరితల ద్రోణి ప్రభావం కారణంగా మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వాన కురుస్తుందని పేర్కొన్నది. కొన్నిచోట్ల వడ గండ్లు, పిడుగులు కూడా పడవచ్చని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

– అక్షర దర్బార్, హనుమకొండ



# కొత్త సర్కిళ్లు ఏర్పాటు చేయాల్సిందే

- ప్రస్తుతం ఉన్న రెండు సర్కిళ్లకు వెళ్లేందుకు కొన్ని ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు
- కొత్త సర్కిల్స్ ఏర్పాటుతో ప్రజలకు పౌర సేవలు అందుబాటులోకి వస్తాయంటున్న కార్పొరేటర్లు
- శంకుస్థాపనకే పరిమితమైంది కొత్త సర్కిల్ : మరుపల్ల రవి
- పన్నులు తీసుకుంటున్నందున కొత్తవి పెట్టాలి : శివకుమార్
- శాస్త్రీయంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది : అనిత

02

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం నాలుగేళ్ల క్రితం మంజూరు చేసిన కొత్త సర్కిల్ కార్యాల యాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్లు అభిప్రాయపడ్డారు. పౌర సేవలను అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కొత్తగా రెండు సర్కిల్ కార్యాలయాలను మంజూరు చేసిందని, జీవో ప్రకారం హనుమకొండలో ఒకటి, అండర్ రైల్వే గేటు ప్రాంతంలో మరొకటి కొత్తగా 2 సర్కిల్ కార్యాలయాలను ఏర్పాటు చేయా ల్సిందేనని అన్నారు. కొత్త సర్కిల్ కార్యాల యాల ఏర్పాటుపై 'అక్షరదర్బార్' జీడబ్ల్యూ ఎంసీ పరిధిలోని కొందరు కార్పొరేటర్ల అభిప్రా యాలను సేకరించింది. ఏమన్నారంటే వారి మాటల్లో... – అక్షరదర్బార్, వరంగల్

# దివ్యాంగులకు చేయూత



## వితంతువులకు సైతం వర్తింపు

- తెరపైకి పింఛన్ల పెంపు అంశం
- ఆరు గ్యారెంటీల్లో ఇది చివరి గ్యారెంటీ
- త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చెంతకు ఫైల్ ?

03

**వితంతువు పింఛన్**

గత ప్రభుత్వ హయాంలో రూ.2,016

రూ.4 వేలు ప్రస్తుత ప్రభుత్వ హామీ

**దివ్యాంగుల పింఛన్**

గత ప్రభుత్వ హయాంలో రూ.4,016

రూ.6 వేలు ప్రస్తుత ప్రభుత్వ హామీ

రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికపరమైన ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నది. ఇప్పటికే 'మహాలక్ష్మి' పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నది. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు 'రైతుభరోసా' అమలు చేస్తున్నది. 'గృహజ్యోతి' ద్వారా గృహావసరాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంట్ సరఫరా చేస్తున్నది. ఇటీవల యువతకు ఆర్థిక సాయం అందించేందుకు 'రాజీవ్ యువ వికాస' పథకానికి శ్రీకారం చుట్టింది. ఇక ఇప్పుడు ఆరో గ్యారెంటీ అయిన 'చేయూత' వంతు వచ్చింది. తమ పార్టీ అధికారంలోకి వస్తే పింఛన్లు పెంచుతామనే హామీని నిలబెట్టుకునేందుకు కసరత్తు ప్రారంభించింది. వృద్ధులను మినహాయించి ముందుగా వితంతువులు, దివ్యాంగుల పింఛన్లు పెంచాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. వాస్తవానికి పింఛన్ల పెంపు రాష్ట్రప్రభుత్వానికి ఆర్థిక భారమే. ప్రస్తుతం పింఛన్లకు సర్కార్ ఏటా రూ.12 వేల కోట్లు వెచ్చిస్తున్నది. ఒకవేళ పింఛన్ల పెంపు పూర్తిగా అమలైతే ఏడాదికి రూ.24 వేల కోట్ల సొమ్ము అవసరమవుతుంది. కొంతలో కొంత ఆర్థికంగా ఉపశమనం పొందేందుకు ప్రస్తుతానికి వృద్ధులను మినహాయించి వితంతువులు, దివ్యాంగుల వరకు పింఛన్లు పెంచాలనే నిర్ణయానికి సర్కార్ వచ్చినట్లు తెలిసింది.

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

# నడిరోడ్డులో మహిళపై హత్యాయత్నం

03

- గొడ్డలితో దాడిచేసిన నిందితుడు
- పోలీస్ స్టేషన్ పక్కనే ఘటన
- బాధితురాలు మర్డర్ కేసులో నిందితురాలు



# నేరస్తుల మూలాలను కనిపెట్టాలి

- నేరాల నియంత్రణకు విజుబుల్ పోలీసింగ్ అవసరం
- వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్
- మామూనూర్ డివిజన్ పోలీస్ స్టేషన్ల సందర్శన

05

# ఏసీబీ వలలో ఇద్దరు ఉద్యోగులు

రూ.25 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన సూపరింటెండెంట్, జూనియర్ అసిస్టెంట్

05

# ఎర్రబెల్లిని విమర్శిస్తే ఖబర్దార్

## మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్

అక్షర దర్బార్, తొర్రూరు : మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును విమర్శిస్తే ఖబర్దార్.. తరిమికొడతామని తొర్రూరు మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హయాంలో పాలకుర్తి నియోజకవర్గంలోని పలు మండలాల్లో చేసిన అభివృద్ధిని తమ ఖాతాలో వేసుకోవడానికి కాంగ్రెస్ యత్నించడం హాస్యాస్పదమన్నారు. తొర్రూరులో మినీ ట్యాంక్ బండ్ పనులు దయన్న హయాంలో మంజూరు అయితే ఇప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కొబ్బరికాయలు కొట్టి ప్రారంభోత్సవాలు చేయడం సిగ్గుచేటన్నారు. తొర్రూరు పట్టణంతో పాటు, మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ హయాంలో దయాకర్ రావు చేసిన పనులు తప్ప మరేమీ కనిపించడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు స్థానం లేదని ఆ పార్టీ కార్యకర్తలకే అర్థమైందన్నారు. ప్రతిపక్షాల నాయకులను ఉన్నపలంగా చేర్చుకుంటున్నారని, వారే కాంగ్రెస్ ను ఓడిస్తారని స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలమైందని, ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి పాలన చేత కావట్లేదని చేతులెత్తేశాడని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. సమావేశంలో పిఎసిఎస్ డైరెక్టర్ జనార్ధన్ రాజు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, నాయకులు ఈనెపల్లి శ్రీనివాస్, ఎస్.కె అంకుస్, మాలోత్ కాలు నాయక్, లేగల వెంకట్ రెడ్డి, మాచర్ల వెంకన్న, కుమారస్వామి, దామోదర్ రెడ్డి, గోసంగి భాస్కర్, సోమలింగం, పయ్యావుల రామ్మూర్తి, బాబు నాయక్, ఎర్రం రాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్



# గ్రేటర్ పరిధిలో కొత్త సర్కిళ్లు ఏర్పాటు చేయాల్సిందే

- ప్రస్తుతం ఉన్న రెండు సర్కిళ్లకు వెళ్లేందుకు కొన్ని ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు
- కొత్త సర్కిల్స్ ఏర్పాటుతో ప్రజలకు పౌర సేవలు అందుబాటులోకి వస్తాయంటున్న కార్పొరేటర్లు
- శంకుస్థాపనకే పరిమితమైంది కొత్త సర్కిల్ : మరుపల్ల రవి
- పన్నులు తీసుకుంటున్నందున కొత్తవి పెట్టాలి :శివకుమార్
- శాస్త్రీయంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది : అనిత




అక్షరదర్బార్, వరంగల్ :

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం నాలుగేళ్ల క్రితం మంజూరు చేసిన కొత్త సర్కిల్ కార్యాలయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్లు అభిప్రాయపడ్డారు. పౌర సేవలను అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కొత్తగా రెండు సర్కిల్ కార్యాలయాలను మంజూరు చేసిందని, జీవో ప్రకారం హనుమకొండలో ఒకటి, అండర్ రైల్వే గేటు ప్రాంతంలో మరొకటి కొత్తగా 2 సర్కిల్ కార్యాలయాలను ఏర్పాటు చేయాల్సిందేనని అన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న కాజీపేట, కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయాలు కార్పొరేషన్ పరిధిలోని కొన్ని ప్రాంతాల ప్రజలకు దూరంగా ఉండటం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, సర్కిల్ కార్యాలయాలు అందుబాటులో ఉంటేనే ప్రజలు సత్వర సేవలను పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. జీవో ప్రకారం శాస్త్రీయంగా కొత్త సర్కిల్ కార్యాలయాలను ఏర్పాటు చేసి పౌర సేవలను ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. కొత్త సర్కిళ్ల ఏర్పాటుపై 'అక్షరదర్బార్' జీడబ్ల్యూఎంసీ పరిధిలోని కొందరు కార్పొరేటర్ల అభిప్రాయాలను సేకరించింది. ఏమన్నారంటే వారి మాటల్లో...



## కొత్త సర్కిల్ పెట్టాల్సిందే

- గురుమూర్తి శివకుమార్, కార్పొరేటర్, 66వ డివిజన్



ప్రజల సౌకర్యం కోసం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొత్త సర్కిల్స్ కార్యాలయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా హసన్ పర్తి తదితర ప్రాంతాల ప్రజలు దూరంలో ఉన్న కాజీపేట సర్కిల్ కార్యాలయానికి వెళ్లి వచ్చేందుకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రోజురోజుకీ అనుమతి లేని నిర్మాణాలు పెరుగుతున్నాయి. ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయి. అధికారుల దృష్టికి తీసుకెళ్లాలంటే హసన్ పర్తి తదితర ప్రాంతాల ప్రజలు దూరంలో ఉన్న కాజీపేట సర్కిల్ కార్యాలయానికి వెళ్లాల్సి వస్తుంది. నాలుగేళ్ల క్రితం ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం హనుమకొండలో కొత్త సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. కొత్త సర్కిల్ కార్యాలయం ప్రారంభించకపోవడం వల్ల ప్రభుత్వం రెవెన్యూ కూడా కోల్పోతుంది. ప్రజలనుంచి పన్నులు తీసుకుంటున్నందున ప్రభుత్వం హనుమకొండలో కొత్త సర్కిల్ కార్యాలయాన్ని వెంటనే ఏర్పాటు చేసి తీరాలి.

## ప్రజలకు అందుబాటులో ఉండాలి

- మరుపల్ల రవి, కార్పొరేటర్, 40వ డివిజన్



పాలన సౌలభ్యం కోసం ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయం పరిధిలోని కొన్ని ప్రాంతాల ప్రజలకు ప్రస్తుతం ఉన్న సర్కిల్ కార్యాలయాలు దూరంగా ఉన్నాయని ప్రభుత్వం కొత్త సర్కిల్ కార్యాలయాల ఏర్పాటుకు నాలుగేళ్ల క్రితం జీవో ఇచ్చింది. అప్పట్లో హడావుడిగా వరంగల్ లో రంగసాయిపేట వద్ద కొత్త సర్కిల్ కార్యాలయం ఏర్పాటు కోసం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అది ముందుకు వెళ్లకుండా శిలాఫలకానికే పరిమితమైంది. భవన నిర్మాణం జరగలేదు. కొత్త సర్కిల్ కార్యాలయం ఏర్పడలేదు. దీంతో అండర్ రైల్వే గేట్ అవతల ఉన్న ప్రాంతాల ప్రజలు దూరంలో ఉన్న కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయానికి వెళ్లి రావడానికి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ కార్యాలయం ఏది కూడా అందుబాటులో ఉంటేనే ప్రజలు తమ సమస్యలను చెప్పుకొని పరిష్కారాన్ని పొందే అవకాశం ఉంటుంది. రోజురోజుకీ జనాభా పెరుగుతుంది. అదే స్థాయిలో సమస్యలు పెరుగుతున్నాయి. అధికారులు కూడా అందుబాటులో ఉండటం లేదు. సమీక్షలు, ఇతర సమావేశాల పేరుతో అందుబాటులోకి రావడం లేదు. సమస్యలు ఏమైనా ఉంటే చెప్పుకోవడానికి ఉర్సు, కరీమాబాద్ తదితర ప్రాంతాల ప్రజలు దూరంలో ఉన్న కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయానికి వెళ్లి రాలేకపోతున్నారు. అంతేకాదు డివిజన్ కో వార్డు కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేసి అన్ని విభాగాలు ఒకే చోట ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. తద్వారా ఆయా డివిజన్ ప్రజలు స్థానికంగా ఉండే తమ వార్డు కార్యాలయంలోనే పౌర సేవలను పొందగలరు.

## శాస్త్రీయంగా ఏర్పాటు చేయాలి

- జలగం అనిత, కార్పొరేటర్ 44వ డివిజన్



ప్రస్తుతం 44వ డివిజన్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండు సర్కిల్ కార్యాలయాల పరిధిలో ఉంది. ఈ డివిజన్ లోని కొన్ని గ్రామాలు కాజీపేట సర్కిల్, మరికొన్ని గ్రామాలు కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయం పరిధిలో ఉన్నాయి. ఇలా ఒక డివిజన్ పరిధి రెండో సర్కిల్స్ లో ఉండటంవల్ల పాలనాపరంగా అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇలా ఒక డివిజన్ రెండు సర్కిల్ కార్యాలయాల పరిధిలో గాకుండా ఒకే సర్కిల్ కార్యాలయం పరిధిలో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం నాలుగేళ్ల క్రితం ఇచ్చిన జీవో ప్రకారం జీబ్ల్యూఎంసీ పరిధిలో కొత్తగా రెండు సర్కిళ్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. వాటిని శాస్త్రీయంగా ఏర్పాటు చేసి ఒక డివిజన్ మొత్తం ఒకే సర్కిల్ కార్యాలయం పరిధిలో ఉండేలా చర్యలు తీసుకోవాలి. పాలన సౌలభ్యం కోసం, ప్రజలకు అందుబాటులో ఉండేలా కొత్త సర్కిల్ కార్యాలయాలను వెంటనే ఏర్పాటు చేయాలి.

# ఉమ్మడి జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్

- నేడు పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షం
- మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల్లో తీవ్రత

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: నిన్నమొన్నటి వరకు ఎండలు దంచికట్టాయి. ఈ రెండు రోజుల నుంచి కాస్త ఉష్ణోగ్రతలు తగ్గి, మోస్తరు వానలు కరవడంతో రాష్ట్రప్రజలు కాస్త ఉపశమనం పొందారు. హైదరాబాద్ వాతావరణశాఖ మరో చల్లటి వార్త చెప్పింది. బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి ప్రభావం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా మరో ఐదురోజుల పాటు వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. రానున్న మూడు రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. మంగళవారం భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన కురిసింది. హనుమకొండ, వరంగల్, ములుగు జిల్లా_ల్లో వర్ష ప్రభావం ఎక్కువగా ఉంది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచాయి. మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాలపై ఉపరితల ద్రోణి ప్రభావం ఎక్కువగా ఉంటుందని, అందుకే ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశామని వాతావరణ శాఖ వెల్లడించింది. మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులు పడతాయని, ఉరుములు మెరుపులతో కూడిన వానలు పడతాయని వాతావరణశాఖ హెచ్చరించింది.







# ఈత.. జాగ్రత్త

- ఉత్సాహం మాటున పెను ప్రమాదం
- క్షణాల్లో ముగుస్తున్న విలువైన జీవితాలు
- పిల్లల్లో అవగాహన పెంచితే మేలు

అక్షర దర్బార్, తొర్రూరు : అసలే వేసవి కాలం... అందులోనూ సెలవులు. చాలా మంది పిల్లలు సరదాగా ఆడుకోవడం కోసం బావులు, చెరువులు, కుంటల వద్దకు వెళ్తుంటారు. అయితే ఈ సరదానే వారి ప్రాణాలను బలి తీసుకుంటోంది. సెలవులు పిల్లలకు ఆట విడుపుగా మారాయి. గ్రామాల్లో చాలా వరకు యువత, పిల్లలు బావులు, చెరువుల్లో ఈతకు వెళ్తుంటారు. కొత్తగా ఈత నేర్చుకోవాలన్నా.. ఎండ వేడి నుంచి ఉపశమనం పొందేందుకు చెరువుల్లో ఈత కొట్టాలన్నా ఉత్సాహం ఉన్న పిల్లలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా నీటిలోకి దిగితే ప్రమాదాల బారిన పడే అవకాశం పొంచి ఉంది. వీరికి చెరువుల్లో నీళ్ల లోతు, ఈత కొట్టడంపై పెద్దగా అవగాహన ఉండదు. ఇలాంటి వారే ఎక్కువగా ప్రమాదాలకు గురవుతుంటారు.

### జాగ్రత్తలు తీసుకోవాలి

ఈత రాని పిల్లలు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా... నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయే ప్రమాదముంది. కావున తల్లిదండ్రులు పిల్లలను కనిపెడుతూ ఉండాలి. తప్పనిసరి పరిస్థితుల్లో ఈతకు వెళ్ళాలనుకుంటే వారి వెంట ఈత వచ్చిన పెద్దలు తప్పకుండా వెళ్ళాలని నిపుణులు చెబుతున్నారు. పిల్లల సరదా కుటుంబాల్లో విషాదం నింపకుండా ఉండాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలకు ఈత నేర్పించే సమయంలో నీటిలో మునిగిపోకుండా కాపాడే లైఫ్ జాకెట్లను వినియోగించాలి. చెరువులు, కుంటలు, బావుల లోతు ఎంత ఉందో ముందుగానే తెలుసుకోవాలి. ఈత రాని వారు ఎట్టి పరిస్థితుల్లోనూ నీళ్లల్లోకి దిగవద్దు.

### పిల్లలను ఈతకు ఒంటరిగా పంపించొద్దు

**ఎస్సై ఉపేందర్, తొర్రూరు**



వేసవి సెలవుల దృష్ట్యా పిల్లల పట్ల తలిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. ఒంటరిగా చెరువులు, కుంటల వద్దకు పంపించొద్దు. ఈత రాని వారు నీళ్లలోకి దిగొద్దు. పిల్లల వెంట తప్పకుండా పెద్దలు వెళ్ళాలి.

# మహిళ పై హత్యాయత్నం

- గొడ్డలితో దాడిచేసిన నిందితుడు
- పోలిస్ స్టేషన్ సమీపంలోనే ఘటన
- బాధితురాలు మర్డర్ కేసులో నిందితురాలు



అక్షర దర్బార్,కాటారం : తన తండ్రి మృతికి కారణమైన వ్యక్తులను ఎలాగైనా చంపాలని కక్ష పెంచుకున్న యువకుడు సమయం కోసం వేచి చూశాడు. నిందితురాలు జైలు నుంచి విడుదలైనట్లు తెలుసుకున్నాడు. పక్కా రెక్కీ నిర్వహించి మాటు వేసి అంతా చూస్తుండగానే నడిరోడ్డుపై గొడ్డలితో దాడికి పాల్పడ్డాడు. స్థానికులు అడ్డుకోవడంతో ప్రాణాలతో బయటపడిన బాధితురాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. కాటారం మండలం దేవరాంపల్లి గ్రామానికి చెందిన మారపాక లక్ష్మీ(42) కొన్ని నెలల క్రితం జరిగిన హత్య కేసులో అరెస్ట్ అయి కండీషన్ బెయిల్ మీద ఇటీవలే విడుదలైంది. దీంతో కండీషన్ బెయిల్ నిబంధనల ప్రకారం ప్రతీ మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో హాజరై తిరిగి వెళ్తుంది. అక్కడే మాటువేసి ఉన్న మారపాక సారయ్య కుమారుడు అంజి ఒక్కసారిగా వచ్చి మారపాక లక్ష్మీపై గొడ్డలితో వేటువేయగా కిందపడిపోవడంతో స్థానికులు అడ్డుకున్నారు. తీవ్రగాయాలతో కొట్టుమిట్టాడుతున్న లక్ష్మీని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపడుతున్నారు. నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

# ఘనంగా హనుమాన్ స్వాములకు బిక్ష

అక్షర దర్బార్, దుగ్గొండి : దుగ్గొండి మండలంలోని గిర్నిబావిలో ఆంజనేయస్వామి మాలధారణ భక్తులకి మంగళవారం ఘనంగా బిక్షా నిర్వహించారు. గ్రామానికి చెందిన మట్ట సుజాత రాజు దంపతులు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ విగ్రహానికి చందనం వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 80 మంది హనుమాన్ స్వాములకి భిక్ష పెట్టించారు. కార్యక్రమంలో రాజు కుటుంబ సభ్యులు, స్వాములు పాల్గొన్నారు.



# పనులు ఆలస్యమైనందుకేనా పాలాభిషేకాలు

- 16నెలల్లో 16పైసల పని చేయని మంత్రి
- మంథని ఎమ్మెల్యే దృష్టిలో ప్రజలంటే చులకనే
- కిషన్‌రావుపల్లి రోడ్డుకు ఇంత ఆలస్యమెందుకు
- మంత్రిగా ఫారెస్ట్ క్లియరెన్స్‌కు రెండు నెలలు పడ్తదా
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



అక్షర దర్బార్, మల్హర్ : మండలంలో అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో ఆలస్యం చేస్తున్నందుకే మంత్రి పాలాబిషేకాలు చేయించుకుంటున్నాడా అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. మల్హర్ మండలం కిషన్ రావుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మల్హర్ మండల ప్రజల చిరకాల స్వప్నం ఖమ్మంపల్లి బ్రిడ్జి నిర్మాణం చేసి మండల ప్రజలకు దూరభారం తగ్గించేలా రహదారుల సౌకర్యాలు కల్పించామన్నారు. కోల్ కారిడార్ గా పేరున్న భూపాలపల్లికి నిత్యం మంథని నుంచి రాకపోకలు సాగుతున్న క్రమంలో ఖమ్మంపల్లి, తాడిచర్ల, కిషన్ రావుపల్లి మీదుగా భూపాలపల్లికి చేరేలా నిధులు మంజూరీ చేసి రహదారి నిర్మించామని, అయితే కిషన్ రావుపల్లి నుంచి భూపాలపల్లి వరకు మధ్యలో ఫారెస్ట్ క్లియరెన్స్ రాక పనులు ఆగిపోయాయని తెలిపారు.అటు తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, మంథని ఎమ్మెల్యే మంత్రిగా అయినా ఇప్పటి వరకు ఈ రహాదారిని పూర్తి చేయలేదన్నారు. సాధారణ ఎమ్మెల్యేలా కాకుండా మంత్రిగా ఉండి రోడ్డును పూర్తి చేయడంలో 16నెలలు గడిచిపోయాయని ఆయన విమర్శించారు. రెండు మాసాల క్రితం ఒక జీవో తీసుకువచ్చి నాలుగు కోట్ల రూపాయలు మంజూరీ చేశారని, దీంతో ఆ పార్టీశ్రేణులు మంత్రికి పాలాభిషేకాలు చేయడంతో పాటు ప్రతిపక్షపార్టీకి చెంపపెట్టు అంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మంత్రిగా ఫారెస్ట్ క్లియరెన్స్ కు రెండు నెలలు పట్టినందుకు సిగ్గుపడాలే కానీ ప్రతిపక్షపార్టీలను ఎగతాలి చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. కేవలం ఎన్నికలు వస్తే డబ్బు సంచులతోవచ్చి ఓట్లను, నాయకులను కొనుగోలు చేసి అధికారంలోకి రావచ్చునే అహం మంథని ఎమ్మెల్యేదని ఆయన అన్నారు. 16నెలలుగా కిషన్ రావుపల్లి రోడ్డు పూర్తి చేయకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు నాగులమ్మ గుడి మీదుగా తిరిగి వెళ్లున్నారని, 22కిలోమీటర్ల దూర బారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 16నెలలో ఈ ప్రాంత ప్రజలపై ఎంత ఆర్థికబారం పడిందో ఆ మొత్తం మంత్రి చెల్లించాలని డిమాండ్ చేశారు. కిషన్ రావుపల్లి రోడ్డు పూర్తి అయితే భూపాలపల్లికి అనుసంధానమై రాకపోకలు పెరిగి అభివృద్ధి చెందుతుందనే ఆలోచన తాను ఆనాడే చేశానని, ఈ క్రమంలోనే తాను రోడ్లు వంతెనలు, బ్రిడ్జిల నిర్మాణాలు చేసినట్లు ఆయన వివరించారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచన చేయాలని ఆయన కోరారు.

## పెండింగ్ బకాయిలు
# విడుదల చేయాలి
### పరకాల ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ



అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి పెండింగ్ స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ లను విడుదల చేయాలని, పరకాల పట్టణంలో ఎస్సీ బాయ్స్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ నిర్మించాలని, పరకాల పట్టణంలో ఉన్న ఎస్ ఎం ఎస్ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యుడు మడికొండ ప్రశాంత్ పాల్గొన్నారు.



# భూభారతిపై అవగాహన పెంచుకోవాలి
### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



అక్షర దర్బార్, పరకాల : రైతులు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలని, అప్పుడే భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా హనుమకొండ జిల్లాలోని నడికూడ మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేయగా మంగళవారం మండలంలోని ముస్త్యాల పల్లి, సర్వాపూర్ గ్రామాల్లో జరిగిన సదస్సులో జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. భూ సమస్యలు లేని నియోజకవర్గంగా పరకాలను తీర్చిదిద్దుతానని, గ్రామలలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి గ్రామ రెవెన్యూ పరిధిలో త్వరలోనే ఫ్లెక్సీల రూపంలో ఏర్పాటు చేస్తామన్నారు. భూ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత పకడ్బందీగా సరళమైన పద్ధతిలో నిర్వహించడం చారిత్రాత్మకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ డాక్టర్ నారాయణ, నడికూడ తాహసిల్దార్ నాగరాజు, పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు
# అభినందనీయం
### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

అక్షర దర్బార్, తొర్రూరు : చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని విశ్రాంతిభవనం సమీపంలో తొర్రూరు పురపాలక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వేసవికాలం ప్రారంభమైన నేపథ్యంలో బాటసారులు, ప్రయాణికులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకే ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



# సామాజిక ఉద్యమ నేత ఓంకార్

- **ఎంసీపీఐ (యూ)జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**
- **ఓంకార్ శత జయంతి గోడ పత్రికల ఆవిష్కరణ**

అక్షర దర్బార్,నర్సంపేట : సామాజిక ఉద్యమ నేత కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ అని ఎంసీపీఐ (యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. మంగళవారం నర్సంపేటలోని పార్టీ కార్యాలయం ఓంకార్ భవన్ లో డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ ఆధ్వర్యంలో ఓంకార్ శతజయంతి ఉత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ.. అమరజీవి మద్దికాయల ఓంకార్ తన జీవిత కాలమంతా బడుగు బలహీన వర్గాల సామాజిక అభివృద్ధి కోసం నిత్యం పోరాటాలను కొనసాగించారని తెలిపారు. ఆయన పోరాట ఫలితమే నేటి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణన అని అన్నారు. మే 12న మచ్చాపూర్ లోని ఓంకార్ స్మారక స్తూపం వద్ద ఓంకార్ శత జయంతి ప్రారంభ సభ ఉంటుందని, సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నాగెల్లి కొమురయ్య, కుసుంబ బాపురావు, కన్నం వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు, కేశెట్టి సదానందం, గాజుల వెంకటయ్య, ఎం.డి. మాశుక్, మార్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## డీఎఫ్ వోని కలిసిన
# పెండెం రామానంద్



అక్షరదర్బార్,నర్సంపేట : మత్స్యకారులతో కలిసి టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ వరంగల్ డీఎఫ్ వోని మంగళవారం కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డెబ్బై ఏళ్లుగా పాకాల సరస్సులో 12 గ్రామాలకు చెందిన దాదాపు 200 కుటుంబాలు కులవృత్తిగా చేపలను పట్టుకొని జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. గత 10రోజుల క్రితం పాకాల సరస్సులో చేపలు పడుతున్న మత్స్యకారుల వలలను ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీంతో మత్స్యకారులు ఉపాధిని కోల్పోతున్నారని, హద్దుల ప్రకారం చేపలు పట్టుకొనే అవకాశాన్ని కల్పించాలని కోరగా, డీఎఫ్ఓ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీను, అల్లోరు, లక్ష్మినారాయణ, రమేష్, రాజేందర్, వెంకన్న, రమేష్, రాజు, యాకన్న, రవి, మల్సుర్, G శ్యాంరాజ్, శేఖర్, వెంకటేష్, జితేందర్, వెంకన్న, రాజయ్య, కార్తీక్, భిక్షపతి,సారంగం, సారంగం,కుమార్, తదితరులు పాల్గొన్నారు

## ఆయిల్ పాం సాగుపై
# అవగాహన సదస్సు

అక్షర దర్బార్, పరకాల : ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పరకాల మండలంలోని పోచారం గ్రామంలో రైతు జంగేడి సుధా రత్నాకర్ ఆయిల్ పామ్ క్షేత్రంలో ఉద్యాన శాఖ, రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారి మధులిక మాట్లాడుతూ వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తల నీటి యాజమాన్యం ఎరువులు డ్రిప్ నుండి చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆయిల్ ఫామ్ పంట ఉత్పత్తి కొనుగోలు విషయంలో రైతులు ఆందోళన చెందొద్దని, సేల్ పాయింట్ కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. పంట సాగుకు ఆసక్తిగా ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ , కోడూరి భరత్, కోటారి కంపెనీ డిసిఓ శ్రీనివాస్, పోచారం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఇల్లు లేదు.. ఇందిరమ్మ ఇల్లు
# మంజూరు చేయండి
### - నిరుపేద దళిత దివ్యాంగుడి వేడుకోలు



అక్షరదర్బార్, ఇనుగుర్తి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పథకంలో అర్హులను కాకుండా అనర్హులని ఎంపిక చేసి ఇల్లు అవసరమైన వారిని ప్రక్కనపెట్టున్నట్లుగా నిరుపేద కుటుంబాలు గగ్గోలు పెడుతున్నాయి. ఈ కోవలోనే ఇనుగుర్తి మండలం చిన్న నాగారం గ్రామంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నిరుపేద దివ్యాంగుడు చెడుపాక లక్ష్మయ్య తనకు ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రజాపాలన దరఖాస్తు పెట్టకున్నానని, ఆ తర్వాత కూడా అర్హుల ఎంపిక కోసం నిర్వహించిన గ్రామసభలో సైతం తన దరఖాస్తును పరిశీలించాలని కోరినా..ఇండ్ల పథకంలో అర్హులైన పేర్లలో తన పేరు లేదని, దివ్యాంగుడైన తనకు వచ్చే పింఛన్ మీదనే తన కుటుంబం మొత్తం ఆధారపడి బ్రతకాల్సిన పరిస్థితి ఉందని, రేకుల షెడ్డులో తాను నివసిస్తున్నానని, వర్షాలు, గాలి దుమారాలు ఎక్కువగా వస్తే అది కూడా ఎప్పుడు కూలుతుందో తెలియని దీన స్థితిలో తాము ఉన్నామన్నారు. తన పరిస్థితిని అధికారులు గమనించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో దరఖాస్తు అందజేసినట్లు లక్ష్మయ్య "అక్షర దర్బార్" ప్రతినిధితో తెలిపాడు.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు
# కేటాయించాలి

అక్షర దర్బార్, కేసముద్రం : ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లను అర్హులకే కేటాయించాలని కాట్రపల్లి గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం కాట్రపల్లి గ్రామస్తుల ఆద్వర్యంలో ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అక్రమాలు చోటుచేసుకున్నాయని,అధికా రులు పారదర్శకంగా సర్వే చేపట్టలేదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో కాంగ్రెస్ నాయకులు,బంధువులు,కార్యకర్తల పేర్లను నమోదు చేయడం సిగ్గుచేటన్నారు. అర్హులను కాదని అనర్హులను ఎంపిక చేస్తే ధర్నాలు రాస్తా రోకోలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రజిత, అనిత, రమ, ఎల్లమ్మ, యమున, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తడవకుండా
# జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లాలో 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు :కలెక్టర్ ప్రావీణ్య.

అక్షర దర్బార్, పరకాల : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరిపోను టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని, వర్ష సూచన ఉన్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సూచించారు. మంగళవారం హనుమకొండ జిల్లా నడికూడ మండలం చౌటపర్తిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతులు, నిర్వాహకులతో మాట్లాడారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, స్థానిక తహసీల్దార్ నాగరాజు పాల్గొన్నారు.



## చొరబాటుదారులను పంపేయాలి

- తహసీల్దార్ కు బీజేపీ నేతల వినతిపత్రం

అక్షరదర్బార్, నూగూరు వెంకటాపురం: వెంకటాపురం మండలంలో పాకిస్తానీయులు, బంగ్లాదేశీయులు, అక్రమ చొరబడుదారులు ఎవరైనా ఉంటే పరిశీలించి వారి వారి దేశాలకు తిప్పి పంపాలని కోరుతూ బీజేపీ నేతలు వెంకటాపురం తహసిల్దార్ లక్ష్మీరాజయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ కౌన్సిల్ నెంబర్ బొల్లె సునీల్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సునీల్ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సునీల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సాధనపల్లి విజయ్ కుమార్, నోముల కిషన్, కోగిల శ్రీను, తోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.





## సరస్వతీ పుష్కరాలకు
# పటిష్ట ఏర్పాట్లు

- భక్తులకు సకల వసతులు కల్పించాలి
- రవాణా, శానిటరీ, భద్రతా, వైద్యం, ప్రచార చర్యలు పక్కాగా ఉండాలి
- గతంలో సమ్మక్క సారక్క ఇతర దైవ కార్యాల అనుభవాలతో ఏర్పాట్లు చేయాలి
- చిన్న పిల్లలు, గర్భిణీలు, వృద్ధులకు ఎటువంటి ఇబ్బందులు రావొద్దు
- పెండింగ్ ఇంజినీరింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- అధికార యంత్రాంగానికి రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబు ఆదేశం
- రివ్యూ మీటింగులో పాల్గొన్న సీఎస్, డీజీపీ, ఎండోమెంట్ ప్రిన్స్ పల్ సెక్రటరీ

అక్షరదర్బార్, హైదరాబాద్: భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవహించే "అంతర్వాహిని" సరస్వతీ నదీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికార యంత్రాంగానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీ, పరిశ్రమలు, చేనేత శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. మంగళవారం మంత్రి సురేఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల రివ్యూ మీటింగ్ హైదరాబాద్ సెక్రటేరియట్ లోని ఎండోమెంట్ మంత్రి కార్యాలయంలో జరిగింది. అత్యంత పవిత్రమైన ఈ త్రివేణి సంగమ స్నానానికి లక్షలాది భక్తులు మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వస్తారని తెలిపారు. సరస్వతీ నది పుష్కరాలు బృహస్పతి మిథున రాశి (మిథునరాశి )లోకి ప్రవేశించినప్పటి నుంచి 12 రోజుల పాటు ఆచరిస్తారని, ఉమ్మడి రాష్ట్రంలో వచ్చిన పుష్కరాలు తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడిన తరువాత వచ్చాయని అన్నారు. ఈ నెల 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలో పుష్కరకాలం ప్రారంభమవుతాయని, అప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని చెప్పారు. 'సరస్వతీ పుష్కరాలు' పండుగకు స్నాన ఘాట్ల విస్తరణతో సహా వివిధ అభివృద్ధి పనులను విస్తృతంగా చేపట్టినట్లు మంత్రులు తెలిపారు. కొన్ని చిన్న చిన్న పనులు పెండింగ్ లో ఉన్నాయని... అవి కూడా పుష్కరాలు ప్రారంభం అయ్యేలోగా అయిపోతాయని అధికారులకు మంత్రులు నివేదించారు.

### - పీఠాధిపతులో పవిత్ర పుష్కర స్నానం

సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు ఒక పీఠాధిపతి ఈ పుష్కర స్నానం చేయనున్నట్టు మంత్రి కొండా తెలిపారు. పుష్కర ప్రారంభం మే 15, 16వ తేదీన శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠం, రంగంపేట, మెదక్ నుంచి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామిలు పాల్గొని సరస్వతి పుష్కరాలను ప్రారంభిస్తారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సీఎస్ రామకృష్ణరావు, డీజీపీ జితేందర్, దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఆర్ అండ్ బీ ప్రిన్స్ పల్ సెక్రటరీ వికాస్ రాజ్, సెర్ఫ్ సీఈఓ దివ్యా దేవరాజన్, ఎండోమెంట్ కమిషనర్ వెంకటరావు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఇతర శాఖల ఉన్తాధ◌ికారులు, ఆలయ ఈఓ మహేశ్, ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.




## ఏసీబీ వలలో
# ఇద్దరు ఉద్యోగులు

- రూ.25 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన సూపరింటెండెంట్, జూనియర్ అసిస్టెంట్

అక్షరదర్బార్, ములుగు: ములుగు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇద్దరు ఉద్యోగులు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడ్డారు. అనారోగ్యం పాలై లీవ్ తీసుకున్న సహచర ఉద్యోగి మెడికల్ బిల్ సెటిల్మెంట్ చేసి ట్రెజరీకి పంపించేందుకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని సూపరింటెండెంట్ గాదెగోని సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ సానికొన్ను సౌమ్య లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు తమను సంప్రదించడంతో ఏసీబీ అధికారులు వల పన్నారు. ఈ క్రమంలో మంగళవారం రూ.25 వేల లంచం తీసుకుంటుండగా సూపరింటెండెంట్ సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ సౌమ్యను రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు ములుగు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో పట్టుకున్నారు. రూ.25వేలలో రూ.20 వేలు సుధాకర్, రూ.5 వేలు సౌమ్య బాధితుడి నుంచి తీసుకుంటున్న క్రమంలో పట్టుకున్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. లంచం తీసుకుంటూ పట్టుబడిన సుపరింటెండెంట్ సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ సౌమ్యను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. కోర్టులో హాజరు పరుచనున్నట్లు తెలిపారు.

# నేరస్తుల మూలాలను కనిపెట్టాలి



- నేరాల నియంత్రణకు విజుబుల్ పోలీసింగ్ అవసరం
- వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్
- మామూనూర్ డివిజన్ పోలీస్ స్టేషన్ల సందర్శన

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మంగళవారం మామూనూర్ డివిజన్ పరిధిలోని మామూనూర్, ఏనుమాముల, గీసుగొండ పోలీస్ స్టేషన్లను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా మామూనూర్ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన ఆయన ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సంబంధిత స్టేషన్ ఇన్ స్పెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి, ఎన్నిసెక్టార్లు ఉన్నాయి, సెక్టార్‌వారిగా ఎస్ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు, వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీల ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతని కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాలను కూడా అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని అన్నారు. ట్రై సిటి పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకు నిరంతరం పనిచేయాలని, నేరాల నియంత్రణకు విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకోసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని సీపీ స్టేషన్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామూనూర్ ఏసీపీ తిరుపతి, ఇన్ స్పెక్టర్లు రమేష్, రాఘవేందర్, మహేందర్ తో పాటు ఎస్ఐలు పాల్గొన్నారు.


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915